# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



బంపర్ పై నిలబడి విద్యార్థుల ప్రయాణం



మోడల్ స్కూల్ దగ్గర బస్సు ఎక్కడానికి విద్యార్థుల రద్దీ (ఫైల్)

- ప్రాణ సంకటంగా మారిన విద్యార్థుల బస్సు ప్రయాణం..
- ప్రయాణికుల అవస్థలు..
- నిద్రావస్థలో ఆర్టీసీ అధికారులు..
- సమయపాలన పాటించని బస్సులు..

# ప్రయాణం.... ప్రమాదం..!

మోడల్ స్కూల్‌లో చదివే విద్యార్థులు ప్రతి రోజు ఉదయం సాయంత్రం అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకొని ఆర్టీసీ బస్సుల్లో పట్టు తప్పితే ప్రమాదమే అనే స్థితిలో ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో మహబూబ్‌నగర్, వనపర్తి వెళ్లే ఉద్యోగులు, ప్రాయాణించే సమయం విద్యార్థులు బడులకు కాలేజీలకు పోయే సమయం ఒకేసారి ఉండడంతో విద్యార్థుల ప్రయాణం కత్తి మీద సాము మాదిరిగా తయారైంది. మహబూబ్‌నగర్, వనపర్తి వయా ఘణపురం మీదుగా వెళ్లే బస్సుల్లో ప్రయాణ చార్జీలు తక్కువగా ఉండడంతో ఉద్యోగులు గణపురం బస్సుల్లోనే ప్రయానం కొనసాగిస్తుంటారు. విద్యార్థులు ఉద్యోగుల ప్రయాణం ఒకేసారి కొనసాగడంతో విద్యార్థులు నిలబడడానికి బస్సుల్లో కనీసం స్థలం లేక ఒకరిపై ఒకరు నిలబడి ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. బస్సుల్లో ప్రయాణికులు నిండగా ఉండడంతో విద్యార్థులు ఫుట్ బోర్డుపై బస్సు బంపర్లపై, టాప్ పై నిలబడి ప్రయాణాలు చేస్తున్నారు. సమయపాలన పాటించని బస్సులతో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు.

*ఖిల్లాఘణపురం, నవంబర్ 27 ప్రభాతవార్త:*

మధ్యాహ్నం సమయాల్లో ప్రయాణికులు లేకపోయినా వరుసగా బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఉన్న సమయంలో బస్సులు రావడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సులు నడపవలసిన ఆవశ్యకత ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యను అభ్యసించడం ఒక ఎత్తైతే బస్సుల్లో ప్రయాణించడం పెద్ద టాస్క్‌గా మారుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు మొద్దు నిద్ర వీడి ప్రయాణికుల సౌకర్యార్థం సమయపాలన పాటిస్తూ బస్సులు నడిపి ఆర్టీసీని లాభాల బాటలో పయనించేలా కృషి చేయాలని విద్యావంతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరగకముందే జాగ్రత్తలు పాటిస్తే సమయపాలనతో బస్సు నడిపితే ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని ప్రయాణికులు భావిస్తారు. మోడల్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులు బస్సు టాప్‌పై ప్రయాణం చేయడం ఆర్టీసీ ఎండి సజ్జనార్ దృష్టికి వెళ్లడంతో విద్యార్థుల సమస్యను పరిష్కరించడానికి బస్సులు సకాలంలో నడపడానికి మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఆర్ఎం కు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిన బస్సు ప్రయాణం రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా చూస్తామని ట్విట్టర్ ద్వారా పేర్కొన్నారు.

## విద్యార్థులకు సకాంలో బస్సులో నడపాలి:

మండల పరిధిలోని దొంతికుంట తాండా మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో బస్సులు నడపాలని మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఆశన్న ఆర్టీసీ అధికారులను కోరారు. పాఠశాల సమయం దాటి పోతుందని ఆత్రుతతో విద్యార్థులు కష్టతరమైన బస్సు ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులను బస్సు క్రమ పద్దతిలో ఎక్కించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.



మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఆశన్న...

## మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఉండాలి:

మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య పేర్కొన్నారు. కొత్తకోట పరిధిలోని అప్పరాల మోడల్ స్కూల్ కు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బస్సులకు విడతలవారీగా ఎక్కే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదకరమైన ప్రయాణాలను విద్యార్థులు మానుకోవాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వడంతో సరిపోదని విద్యార్థుల రవాణా క్షేమంగా ఇల్లు చేరడం ముఖ్యమని అన్నారు.



వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య..

### పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే..

# పాలమూరు జిల్లా సస్యశ్యామలం..

- పెండింగ్ ప్రాజెక్టులకు జీవం పోసిన ఘనత కేసీఆర్ దే..
- సమైక్య రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది పాలమూరు జిల్లా వాసులే..
- సాగు నీటి రాకతో వలసెల్లిన పల్లెలు వెనక్కి వచ్చాయి..
- ఎవరెన్ని అడ్డుపుల్లలు వేసినా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి బీడు భూములను సాగులోకి తెస్తాం..
- డిసెంబర్ 4న మహబూబ్‌నగర్‌లో జరిగే కేసీఆర్ సభ పర్యటనను విజయవంతం చేద్దాం..
- వనపర్తి ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి



సమావేశానికి హాజరైన టీఆర్ఎస్ కార్యకర్తలు

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 27 ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి పాలమూరు జిల్లా సస్యశ్యామలం అవుతుందని పెండింగ్ ప్రాజెక్టులకు జీవం పోసి సాగు నీరు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి మండలం, వనపర్తి పట్టణ టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఆగునీటి రాకతో పాలమూరు జిల్లా స్వరూపం మారిపోయిందని బ్రతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రాలకు బ్రతుకు జీవుడా అంటూ పుట్టకూటి కోసం వలసెల్లిన ప్రజలు వెనక్కి వచ్చారని స్మశానం నిశబ్దమేలినా గ్రామాల్లో పక్షుల కిలకిల రాగాలు పాడి పంటల ధాన్యపు రాశులు దర్శనిమిస్తున్నాయని ఆయన అన్నారు. సమైక్య రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది పాలమూరు జిల్లా ప్రజలేనని ఆయన గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ పట్టుదలతో ఎనిమిదేళ్లలో పాలనలో సమూల మార్పులు సాధ్యమయ్యాయన్నారు. కొందరు స్వార్ధ పూరితమైన వ్యక్తుల కుటీల బుద్దితో కోర్టుల్లో కేసులు వేయడం మూలంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని ఎవ్వరు ఎన్నిరకాలు గా అడ్డపుల్లలు వేసినా ప్రాజెక్టును పూర్తి చేసి పాలమూరు భీడు భూములను సమస్యశ్యామలం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. దశాబ్దాలుగా ప్రజలు అనుభవిస్తున్న గోసను తీర్చిన టీఆర్ఎస్ పార్టీకే ప్రజల ఆశీస్సులు ఉన్నాయని డిసెంబర్ 4వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు సీఎం కేసీఆర్ రానున్నారని సభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్ గౌడ్, వనపర్తి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు

# పేర్లు నమోదు చేయించుకోవాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష**

**నారాయణపేట, నవంబరు 27ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులందరు ఓటరు జాబితాలో తమపేర్లు నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు జిల్లాలో 27, 28 డిసెంబర్ 3,4 తేదీలలో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్న దృష్ట్యా కలెక్టర్ ఆదివారం మధ్యాహ్నం దామరగిద్ద మండల కేంద్రంలోని వివిధ పోలింగ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్లలో బిఎల్ఓలు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ రోజుల్లో తప్పకుండా ఉండి 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరు నమోదు దరఖాస్తు స్వీకరించాల్సి ఉంటుంది. ఓటరు నమోదుతో పాటు జాబితాలో పేర్లు మార్పు, చేర్పులు, నియోజకవర్గం మార్పు, పోలింగ్ స్టేషన్ మార్పు వంటివి దరఖాస్తులు తీసుకుని తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాబోయేది ఎన్నికల సంవత్సరం అయినందున ఓటర్లు చివరి నిమిషంలో హడావిడి చేయకుండా ఈ ప్రత్యేక క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలింగ్ సర్వే సందర్బంగా కలెక్టర్ శనివారం బాల్లి ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్ సంఖ్య 78,79,80,81,82,83,84,85లను తనిఖీ చేశారు. జిల్లాలో 90 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని ప్రతి పోలింగ్ స్టేషన్ లో బిఎల్ఓను ఏర్పాటు చేయడం జరిగిందని, 18 సంవత్సరాలు నిండిన వాళ్లు ప్రతిఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. బిఎల్ఓలు వార్డులలో సేకరించిన వివరాలను గరుడా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా కానీ ఆఫ్‌లైన్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చు. ఆధార్ కార్డు, వయస్సు నిర్ధారించే ధృవీకరణ పత్రం, ఎస్ఎస్‌సీ మెమో, ఫొటో తీసుకుని మీ సమీప పోలింగ్ కేంద్రానికి తీసుకుని రావాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సైతం సేకరించి నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూతు సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

# వన్‌టౌన్ చౌరస్తాలో జంక్షన్ అభివృద్ధి పనుల పరిశీలన

**రాష్ట్ర ఎక్సైజ్‌శాఖమంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్**





జిల్లా సమీకృత భవనాల సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, నవంబరు 27ప్రభాతవార్త :** సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మిగిలిపోయిన సుందరీకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ఆదేశించారు. డిసెంబర్ 4న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం పనులను తనిఖీ చేశారు. భవన సముదాయంలో నిర్మిస్తున్న హెలిప్యాడ్, లాన్, గార్డెన్ తదితర పనులతో పాటు ప్రత్యేకించి సుందరీకణ పనులను తనిఖీ చేశారు. సుందరీకరణ పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పూర్తి చేయాలని చెప్పారు. అలాగే జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల చాంబర్లు, పార్కింగ్ తదితర పనులపై జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు ఇతర అధికారులతో సమీక్షించారు. తక్షణమే పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

జిల్లా అధికారుల కార్యాలయాన్ని ఒకేచోటికి రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఒక పనిపై కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి అందరు అధికారులను కలిసే అవకాశం ఉంటుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావుతో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఆర్అండ్‌బి ఎస్ఈ నరసింగం, ఈఈ స్వామి, డీఈ సంధ్య, ఆర్టీఓ నరేష్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ కె.సి. నర్సింహులు, కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఇంజనీర్, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.





వన్‌టౌన్ చౌరస్తాలో జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి

# పేద ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం..

**గ్రామగ్రామాన పల్లె దవాఖాన ఏర్పాటు చేసి**

**ఆరోగ్య తెలంగాణగా మార్చడం సీఎం కెసిఆర్ లక్ష్యం**

**మల్దకల్, నవంబరు 27ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పల్లె దవాఖానాను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో రూ. 16 లక్షల వ్యయంతో నిర్మాణం చేసి పల్ల దవాఖానాను ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు, పరిపాలించిన నాయకులు గ్రామాలలో వసతి, వైద్య సదుపాయం లేక ప్రజలకు చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ప్రమాదం జరిగిన కర్నూల్‌కు, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్సను పొందేవారు కొంతమంది మార్గమధ్యలోనే మృతి చెందేవారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ దూరదృష్టితో ఆలోచించి వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో ప్రతిగ్రామీణ ప్రాంతంలో నుంచి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని పల్లె దవాఖానా ఏర్పాటు చేసి అన్ని వసతులతో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రిలో కార్పోరేటర్ స్థాయిలో అన్ని రకాలకు సంబంధించిన వైద్యులను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాలకు సంబంధించిన వ్యాధులకు వైద్యులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డయాలసిస్ పేషంట్లకు అన్ని సౌకర్యాలను అదేవిధంగా రాష్ట్రంలోనే అత్యధికమైన ప్రసవాలు, ప్రెగ్నెన్సీ గద్వాలలోని ప్రభుత్వాసుపత్రిలో జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలందరు ఆరోగ్య తెలంగాణకు ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసిలు ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, వైస్ ఎంపిపిలు వీరన్న, సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ చిన్నరాములు, ఎంపిటిసిలు పెద్ద సవారన్న, గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, తెరాస పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్స్, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

# కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలి..

**డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ**

**లింగాల, నవంబరు 27ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలలో అభివృద్ధి జరిగిందే తప్ప, టిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో అభివృద్ధి ఏమి జరగలేదని ఆయన అన్నారు. గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేందుకు రెండు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందన్నారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంఘటితంగా పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాస రావు, ఎంపిపి లింగమ్మ, వైస్ ఎంపిపి నారాయణ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, ఇందిరమ్మ, విజ యలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు షఫి, కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

# ఏకాగ్రతతో సాధన చేస్తేనే విజయం సాధించవచ్చు..

**వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు**

**వనపర్తి క్రైమ్, నవంబర్ 27 ప్రభాతవార్త:** ఎస్సై, కానిస్టేబుల్ శారీరకదారుఢ్య పరీక్షలకు శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ఏకాగ్రతతో సాధన చేస్తేనే ప్రభుత్వ కొలువులు సాధించవచ్చు అని వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎస్సై, కానిస్టేబుల్ శరీరదారుఢ్య పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్న 400మంది అభ్యర్థులకు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా ఎస్పీ అపూర్వరావు బ్యాడ్మింటన్ క్రీడాకారుని సైనా నెహ్వాల్ రన్నింగ్ కోచ్ గోనె రవీందర్ చే శారీరక దేహదారుఢ్య పరీక్షలకు సాధనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కండరాల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, బ్రీతింగ్ కంట్రోల్, పరిగెత్తే విధానం పలు సూచనలు సలహాలు అద్భుతంగా అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని ఇది దష్టిలో ఉంచుకొని ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ప్రోత్సహించే దిశగా ఈశిక్షణ తరగతులను ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రయత్నం చేయాలని సూచించారు. ఏది తనంతట తన దరికి రాదని శోదించి సాధించాలని, సాధన చేస్తేనే విజయం సాధించవచ్చు అని తెలిపారు. ప్రాక్టీస్ చేసే క్రమంలో ఎలాంటి క్రమంలో ఎలాంటి గాయాలకు లోను కావద్దని ఫలితాలు ఏ విధంగా ఉన్న ప్రయత్నంలో మాత్రం మరవవద్దని అభ్యర్థులకు సూచించారు. ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను ప్రోత్సహించే దిశగా





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అపూర్వరావు

-మిగతా2లో..

## తిరుపతిలో సేవ దైవం అనుగ్రహం..

**ఖిల్లాఘనపురం,నవంబర్ 27 ప్రభాతవార్త:** కలియుగదైవం తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధానంలో భక్తులకు సేవ చేయ డం దైవానుగ్రహం అని శ్రీవారి సేవలో పాల్గొన్న జడ్పీటీసీ సామ్యానాయక్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన గో నెల శంకర్ టీం లీడర్‌గాగల పర్యవేక్షణలో జడ్పీటీసీ సామ్యానాయక్ స్వామి వారి సన్నిధానంలో సామాన్య వ్యక్తిగా పనులు చురుకుగా చేస్తూ పలువురి చేత ప్రశంసలు పొందుతున్నారు. తిరుమలలో వెంగమాంబ నిత్యాన్నదాన సత్రంలో ఆదివారం కూరగాయలు తరుముతూ, భక్తులకు సేవ చేసి భక్తి తన్మయత్వంలో శ్రీవారి సేవలో మునిగిపోయారు. సమాజంలో బేదాభావం ప్రజా ప్రతినిధిగా బిజీగా ఉంటే మండల జడ్పీటీసీ వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం హర్షనీయమని హిందూ బంధువులు ఆకాంక్షించారు. జడ్పీటీసీ సామ్యానాయక్ ప్రజా సేవలో భక్తుల సేవలో నిరంతరం కష్టపడి పని చేస్తూ మండల ప్రజల చేత శభాష్ జడ్పీటీసీ అనే విధంగా పనులు చేయడం విశేషం ఈనెల 21వ తేదీ నుండి 30వ తేదీ వరకు 10 రోజులు తిరుమలలోని శ్రీవారి సేవలో భక్తులకు సేవలు అందిస్తామని జడ్పీటీసీ సామ్యా నాయక్ తెలిపారు.



తిరుమలలో శ్రీవారి సేవలో జడ్పీటీసీ సామ్యా నాయక్ గ్రూప్ సభ్యులు

## కొత్తగా 57 ఓటుహక్కు నమోదు కోసం దరఖాస్తులు

**ఇటిక్యాల,నవంబరు 27ప్రభాతవార్త:** మండల పరిధిలోని 49 పోలింగ్ బూతులలో ఆది, సోమవారం రెండు రోజులపాటు ఓటరు నమోదు కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగా 57 మంది అర్హులైన వారు దరఖాస్తులు చేసుకున్నట్లు సీనియర్ అసిస్టెంట్ అజిత్ తెలిపారు. సోమవారం రెండవ రోజు ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో భా గంగా సీనియ్ అసిస్టెంట్ అజిత్. 8 పోలింగ్ బూతులలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న దర ఖాస్తులను పరిశీలించారు. అలాగే ఆర్ఐ సుద ర్శన్‌రెడ్డి పలు గ్రామాలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రెండు రోజులపాటు జరిగిన 57 కొత్త దరఖాస్తులు రాగా 42 మంది చనిపోయిన వారిని తొలగించాలని దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమంలో బిఎల్ఓలు, అంగన్‌వాడి టీచర్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



కొండేరులో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన సీనియర్ అసిస్టెంట్ అజిత్

## 3500 కి.మీ చేరుకున్న వైఎస్ షర్మిళ ప్రజాప్రస్థానం

**మక్తల్, నవంబరు 27ప్రభాతవార్త :** వైఎంఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలమ్మ చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర 3500 కి.మీ. చేరుకుంది. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలో ఆ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినే టర్ కర్ని గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఒక మహిళ నాయకురాలిగా 3500 కి.మీ. పాదయాత్ర చేసి ప్రజా సమస్యలపై ప్రభుత్వం మీద పోరాటం కొనసాగిస్తున్నారని పాదయాత్ర పట్ల ప్రజల్లో కూడా మంచి స్పందన వస్తుందని రాబోయే రోజుల్లో ప్రజ ల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరెంద ్ర్, ఎల్లప్ప, నాగరాజురెడ్డి, మారుతి, గోవర్ధన్, శంకర్, సురేష్‌గౌడ్, సద్దాం, చంద్రశేఖర్‌గౌడ్, మహేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ పార్టీ నాయకులు

## ఏరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో అనాథాశ్రమంలో అన్నదానం..

**వనపర్తి రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:** 53 సంవత్సరాలుగా రైతు సేవలో, రైతుల మన్ననలు పొంది, రైతులచే నమ్మకం చేకూ ర్చుకున్న ఏరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ వా రు 53 సంవత్సరాలు పూర్తి చేసుకొని 54వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా చి ట్యాల చేయూత అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కంపెనీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంత ్రరం ఏరిస్ కంపెనీ ప్రతినిధులు ఏరిస్ కంపె నీని ఉద్దేశించి విజయానికి మూల సూత్రు లైన నమ్మకం, నాణ్యత, విలువలు, విశ్వాసం, దృఢ సంకల్పం, ఐక్యత కాలానికి అనుగుణంగా సంస్థను విజయ తీరాల వైపు ఎదగడానికి మూల స్థంభాలుగా నిలిచాయి అని పేర్కొన్నారు. ప్రస్తు త పంట యొక్క పరిస్థితుల గురించి తెలుసుకొని రైతులకు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో రాజేష్, రాము, బాలబ్రహ్మం, మహేందర్, డీలర్స్ సర్సయ్య, నయూమ్, కరుణాకర్ పాల్గొన్నారు.



అనాధాశ్రమంలో అన్నదానం చేస్తున్న ఏరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ సభ్యులు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మంత్రి..

**వనపర్తి రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయ పడి చికిత్స పొందుతున్న వనపర్తి మండల అంజనగిరి గ్రామానికి చెందిన టీఆ ర్ఎస్ కార్యకర్త తిమ్మయ్యను రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ చిట్యాల వెంకటరావు, తెరాస సీనియర్ నాయకులు అంజ నగిరి దేవన్న, ప్రేమ్‌నాథ్ రెడ్డి, అంజనగిరి ఉపసర్పంచ్ ధర్మేంద్ర, మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, రవి, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన తిమ్మయ్యను పరామర్శిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించిన ఎంఆర్ఓ

**వనపర్తి రూరల్,నవంబర్ 27 ప్రభాతవార్త:** వనపర్తి మండలం ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్ ఓటరు నమోదు ప్రత్యేక దినమును పురస్కరించుకొని చిమనగుంటపల్లి, అంకూర్, చిట్యాల గ్రామాలలోని ఓటు నమోదు సెంటర్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రత్యేక దినాన్ని కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఓటర్ నమోదు బూత్ లెవెల్ అధికారులు ఓటర్ జాబితా లిస్టును పరిశీలించి ఓటు హక్కు నమోదు పై ప్రజలకు అవగాహన కల్పించి సహకరించాలని ఆయన సూచించారు.



ఓటు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఆర్ఓ

## వరిగడ్డి ట్రాక్టర్ గడ్డి తగిలి మల్దకల్ భక్తి మార్గంలో కనకదాసు విగ్రహం ముక్కలు

**మల్దకల్, నవంబరు 27ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వరిగడ్డి లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ భక్తి మార్గంలో ఉన్నటువంటి కనకదాస విగ్రహానికి గడ్డి తగలడంతో కిందపడి ముక్కలైంది. దేవాలయ అధికారులు విగ్రహాలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని రైతులంటున్నారు. కేవలం రోడ్డుపై పోతున్న గడ్డి తగిలిత కిందపడడం ఏంటని వరిగడ్డి ట్రాక్టర్ డ్రైవర్ ఆశ్చర్యపోయాడు.



వరిగడ్డి ట్రాక్టర్ తగలడంతో ముక్కలైన కనకదాసు విగ్రహం

# సొంత మండల అభివృద్ధిని పట్టించుకోని అలంపూర్ ఎమ్మెల్యే

### మండల కేంద్రం అభివృద్ధికి ఆమడదూరం పాదయాత్రలో బీఎస్పీ పార్టీ విమర్శ

**ఇటిక్యాల, నవంబరు 27ప్రభాతవార్త :** అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ఇటిక్యాల మండలానికి చెందిన వ్యక్తి అయిన అభివృద్ధి చేయడం లేదని మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మురుగునీరు గుంతలమయంగా రోడ్లు ఉన్నాయని అలంపూర్ జోగులాంబ జిల్లా బీఎస్పీ పార్టీ ఇంచార్జి కేశవరావు. అలంపూర్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు మహేష్‌లు విమర్శించారు. బీఎస్పీ పార్టీ నాయకులు చేపట్టిన పాదయాత్ర ఆదివారం ఐదవ రోజుకు చేరుకోగా మండల పరిధిలోని ఇటిక్యాల, మునగాల,కోదండపురం, వేముల, ధర్మవరం గ్రామాల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత మండలంలో అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యే అలంపూర్ నియోజకర్గంలోని ఏడు మండలాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తారని మండిపడ్డారు. పాదయాత్రలో ఇటిక్యాల మండల కేంద్రంలో నడుస్తున్నప్పుడు రోడ్లు మురుగునీరు, గుంతలమయంగా మారాయని అలాగే మండలంలో కాక అలంపూర్ నియోజకవర్గంలోని ఏగ్రామం చూసిన ఇలానే దర్శనమిస్తున్నాయని అలంపూర్ అభివృద్ధిని ఎమ్మెల్యే అబ్రహం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే సవతిప్రేమ చూపిస్తున్నాడని రోడ్లపై కమిషన్ ఇవ్వడం లేదని రోడ్ల అభివృద్ధిని ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదా అని వారు ప్రశ్నించారు. ప్రజల ఓట్లు దండుకుని రాజ్యమేలుతున్న ప్రజలను పట్టించుకోవడం లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామం గుంతలమయంగా మారిన రోడ్లపై మీరు ప్రయాణించడం మీకు సిట్టుచేటుగా అనిపించడం లేదా అని ప్రశ్నించారు. అంతేకాక గతంలో పాలించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ కూడా అలంపూర్ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో బహుజన రాజ్యాధికారం వస్తుందని అలంపూర్ నియోజకవర్గంలో నీటిజెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, ప్రధాన కార్యదర్శి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు తిరుపాల్, ఉమ్మడి జిల్లా మహిళా కన్వీనర్ రాములమ్మ, అలంపూర్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో రోడ్లపై మురుగునీటిపై పాదయాత్ర చేస్తున్న బీఎస్పీ నాయకులు

# వాల్మీకి బోయలను ఎస్టీలో పునరుద్ధరించాలి..

**వనపర్తి టౌన్,నవంబర్ 27 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో గత 18 రోజులుగా ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వాల్మీకి బోయలకు సంపూర్ణమద్దతు తెలియజేస్తున్నామని జనసేనా పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు ముకుంద నాయుడు తెలిపారు. వాల్మీకి బోయ కులస్తులను ఉద్దేశించి ముకుంద నాయుడు మాట్లాడుతూ జనసేనా పార్టీ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. గతంలో అదినేత పవన్‌కళ్యాణ్ రాయలసీమ పర్యటనలో బోయల ప్రస్తావన తీసుకొచ్చి ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని వారి న్యాయపరమైన డిమాండ్ లను ప్రభుత్వాలు అమలు చేయాలని ప్రస్తావించిన విషయాన్ని దీక్ష వేదికలో ఉన్న వారికి గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వాల్మీకి బోయలను మోసం చేశాయని ఇంటకా చేస్తున్నాయని వారిని అన్యాయంగా ఎస్టీ జాబితా నుండి తీసేసి బీసీ-ఎ లో చేర్చాలని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కాకుండా మిగతా అన్ని చోట్ల బోయలు ఎస్టీ లుగానే ఉన్నారని అన్నారు.

ఇక్కడ మాత్రం వారిని అన్ని రకాలుగా అణచివేసేందుకు కొంత మంది అగ్రకులాల వాళ్లు బీసీ లుగా మార్చి వారిని ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటుకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ నాగరక ర్నూల్ పార్లమెంట్ కమిటీ సభ్యులు ముకుందా నయుడు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యూత్ సెక్రటరీ బాలకృష్ణ, జిల్లా నాయకులు సురేష్, ఉత్తేజ్, శంకర్, ఆర్.కె కృష్ణ, వాల్మీకి బోయల కార్యచరణ కమిటీ నాయకులు కొంకల వెంకట నారాయణ, వేణుగోపాల్, పెద్దముకుల రవి, బుద్దనగారి అంజి, ఉమ్మల్ల రాములు, కల్వరాల నరసింహ, పెద్దమందడి మండలం సాయిరామ్ మండల వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి దీక్షలో మాట్లాడుతున్న ముకుంద నాయుడు

# పిల్లలను పెడదోవ పట్టకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులది

**మదనాపురం, నవంబరు 27ప్రభాతవార్త :** విజ్ఞానం పొందిన ప్రతి విద్యార్థి దైవసమానత్వం అయిన గురువులను పూజిస్తారని రిటైర్డ్ ఉపాధ్యాయుడు రవిందర్‌రెడ్డి అన్నారు. మదనాపురం మండల పరిధిలోని దంతనూరు గ్రామ సమీపలో గల ఏ వన్ ఫంక్షన్ హాల్‌లో కొత్తకోట ప్రభుత్వ పాఠశాలలో 1994,1995 సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయులు సీతారామరాజు, ఆంజనేయులుగౌడ్, మోహన్‌రెడ్డి, యేసురత్నం, శంకర్‌గౌడ్, శాంతిరెడ్డి,శ్రీనివాసులు, రామచంద్రయ్య, కృష్ణయ్య, బుచ్చయ్య, ఉపాధ్యాయురాలు కలమ్మ, ఫ్లారెన్స్, శ్యామలాదేవి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం పదో తరగతి వరకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకుని వారిని ఒక దగ్గరికి పిలిచి పూర్వ విద్యార్థులంతా ఒకచోట గుమిగూడి గురువులను గుర్తించి సన్మానం చేసి గౌరవించడం ఈనాటి కాలంలో ఆనందించదగ్గ విషయమని పలువురు ఉపాధ్యాయులు ఆనంద భాష్పాలతో అభినందనలు తెలిపారు. చిన్నతనంలో విద్యలో ఉపాధ్యాయులు తమదైన శైలిలో దండించి విద్యాబుద్దులు నేర్పినందుకే నేడు మేము ఈ స్థాయిలో ఉన్నామని దానికి కారణం మీరేనని ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు నాకొండ యాదవ్,రంగారెడ్డి జర్నలిస్టు బ్యూరో ఆవుల రమేష్, పెబ్బేరు ఆంధ్రప్రభ జర్నలిస్టు పరశురాములు, షేక్ రఫీక్, బుల్లితెర నటుడు నసీరుద్దీన్, బాలరాజు, చిలకటి శ్రీనివాసులు, రవి సాగర్, రాచాల రామకృష్ణ, పాలెం నాగిరెడ్డి, టీచర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, కుమ్మరి బాలరాం, ఆర్టీసి డ్రైవర్ నాగిరెడ్డి, కానిస్టేబుల్ అతిక్, కౌన్సిలర్ నాగన్నసాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

### రాందేవ్‌బాబా నోరు అదుపులో పెట్టుకో

# బహిరంగ క్షమాపణ చెప్పుకుంటే కర్రు కాల్చి వాత పెడతాం

### ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత

**మహబూబ్‌నగర్ (నాగర్‌కర్నూల్), నవంబరు 27ప్రభాతవార్త :** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాందేవ్‌బాబా నోరు అదుపులో పెట్టుకోవాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత హెచ్చరించారు. యోగా గురువు రాందేవ్‌బాబా వ్యాఖ్యలపై ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ యోగా గురువు రాందేవ్‌బాబా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా ఉన్నాయన్నారు. మహిలలను కించపరిచేలా వారి మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఈ వ్యాఖ్యలను అచలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తరపున తీవ్రంగా ఖండించారు. మహిళల వస్త్రాధారణ, మహిళల ఆహార విషయాల కారణంగానే స్త్రీలపై హింస జరుగుతున్నదని ఒక ప్రవచనకారుడు (గరికపాటి) మాట్లాడటం, స్త్రీలు ఏ దుస్తువులు ధరించకపోయినా బాగుంటారని రాందేవ్‌బాబా వ్యాఖ్యానించడం (మహారాష్ట్రలోని థానే జిల్లాలో యోగా అనంతరం స్త్రీలు దుస్తులు మార్చుకునే సందర్భంలో దుస్తులు ధరించే సమయం లేకపోతే ఇంటికి వెళ్లాక ధరించవచ్చని అని చెప్పారు). స్త్రీల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా అనేకమంది ప్రముఖులు ఈ మధ్యకాలంలో మాట్లాడడం సమాజం తలదించుకునేలా ఉన్నదన్నారు. రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులు, అవకాశాలు, నచ్చిన పద్దతిలో జీవించే హక్కును కల్పించిందన్నారు. వీటిని పక్కదారి పట్టించి, రాజ్యాంగాన్ని మార్చి మనువాదాన్ని అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే నాయకులు ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ రాబోయే కాలంలో నాయకులకు బుద్ది వచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి అన్ని మహిళా సంఘాలను, స్వచ్ఛంద సంస్థలను, ప్రజాస్వామ్య వాదులను ఐక్యంచేసి పోరాటాలు నిర్వహిస్తామని ఐద్వా సంఘం తరపున హెచ్చరించారు. ఇప్పటికైనా నోటి దురుసు నాయకులు, పెద్దలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తెలిపారు. ఇటువంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఐద్వా ద్వారా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సహాయ కార్యదర్శి సునిత, నాయకురాలు శ్రావణి, భవాని, జ్యోతి, శ్రీవాణి, చంద్రమణి, రాజేశ్వరి, ఇందిరమ్మ, చంద్రకళ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

## తైక్వాండో బెల్ట్స్ ప్రధానోత్సవం..

**వనపర్తి టౌన్,నవంబర్ 27 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో యాదవ కమిటీ హాల్ లో వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్స్ పరీక్షను నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా నుండి 65 మంది విద్యార్థులు వివిధ కలర్ బెల్టు విభాగంలో పాల్గొని కిక్స్, పంచెస్, బ్లాక్స్, స్పారింగ్ లలో ఉత్తీర్ణత సాధించి రెడ్ వన్ బెల్ట్స్-4, రెడ్ న బెల్ట్స్-10, బ్లూ వన్ బెల్టు-9, గ్రీన్ వన్ బెల్ట్స్-6, ఎల్లో వన్ బెల్ట్స్-7, ఎల్లో బెల్ట్స్-10 బెల్టులను, సర్టిఫికేట్లను సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బెల్ట్స్ జనరల్ సెక్రటరీ మాస్టర్ జి.ప్రభాకర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు జి.స్వామి, ట్రెజరర్ కె.వెంకటేష్, జిల్లా అసోసియేషన్ సభ్యులు శేఖర్, శివకృష్ణ, రేవంత్ రెడ్డి, దీక్షిత్, భాను, గగన్, వరుణ్ సాయి, ప్రేమహర్షిత, సాయి, యశస్విని పాల్గొన్నారు.

## ఓటరు నమోదు చేసుకోవాలి

**మహబూబ్‌నగర్ (నాగర్‌కర్నూల్),నవంబరు27ప్రభాతవార్త:** 1.1. 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తవుతున్న యువతీ, యువకులకు అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ తెలిపారు. యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా కానీ, ఆఫ్ లైన్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆధార్‌కార్డు, వయస్సు నిర్ధారించే ధృవీకరణ పత్రం ఎస్ఎస్‌సీ మెమో, ఫొటోతో తమ సమీప పోలింగ్ కేంద్రంలో ఓటరు జాబితాలో పేరుమార్పు, నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ మార్పు వంటివి సైతం చేసుకోవడానికి సువర్ణావకాశం ఉందన్నారు.

## రైల్వే విద్యుత్ లైన్లు పరిశీలించిన దక్షిణ మధ్యరైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్



**దేవరకద్ర, నవంబరు 27ప్రభాతవార్త :** దేవరకద్రలో ఆదివారం రైల్వే విద్యుత్ లైన్‌ను దక్షిణమధ్య రైల్వే ప్రి న్సి పల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పిడి మిశ్రా పరిశీలించారు. మహ బూబ్‌నగర్ నుండి గద్వాలవరకు రైల్వే వి ద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఆ పనుల పురోగతిని తెలుసుకోవడానికి పిడి మిశ్రా ప్రత్యేక కో ట్రయిన్ ద్వారా వచ్చి పరిశీలించారు. అక్కడ క్కడ దిగి రైల్వే ట్రాక్‌పై ఏర్పాటు చేసిన రైల్వేవిద్యుత్ లైన్‌ను పరిశీలించి సంబంధిత అధికారులతో అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట చీఫ్ సిగ్నల్ టెలికాం ఇంజనీర్ మనోజ్‌గుప్తా, ఏడిఆర్ఎం కోటేశ్వర్‌రావు, సీఈడిసి సురంజన్‌తో పాటు ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.

## ఏకాగ్రతతో సాధన చేస్తేనే విజయం సాధించవచ్చు..




**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ శరీరదారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు తుది పరీక్షలకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖ, సాహితి కళావేదిక పక్షాన అథ్లెటిక్ కోచ్ రవీందర్ ను, మెకానిక్ శ్రీను ను, రవి సాగర్ ను ఎస్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎస్సై యుగంధర్ రెడ్డి, ఎస్సై, కానిస్టేబుల్ కోచింగ్ శిక్షకులు రాజాగౌడ్, గౌస్ పాష, ప్రముఖ వైద్యులు డా.రమేష్ బాబు, సాహితి కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, తెలుగు వ్యాఖ్యాత బైరోజు చంద్రశేఖర్, రేడియంట్ పాఠశాల గౌరవ సలహాదారు భాస్కర్, ఫిజికల్ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, పీఈటీలు తిరుపతయ్య, శ్రీకాంత్, హాకీ కోచ్ సాగర్, కరాటే శిక్షకులు మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి:మక్తల్ సీఐ సీతయ్య

**మక్తల్, నవంబరు 27ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్‌వారి ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి జూనియర్స్, సబ్ జూనియర్స్ బాల,బాలికలకు సైక్లింగ్ పోటలను మక్తల్ సిఐ సీతయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే, ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, క్రీడల వలన మానసిక ఉల్లాసం, స్నేహభావం, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతాయని ఆయన తెలిపారు. క్రీడల కొరకు నా పూర్తి సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. విశ్రాంత పీఈటీ బి. గోపాలం పదవి విరమణ పొంది కూడా క్రీడలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నందుకు ఆయనను అభినందించారు. పోటీలు మక్తల్ పెద్ద చెరువు మిని ట్యాంక్‌బండ్ నుంచి కాచ్‌వార్ వరకు పోటీలను నిర్వహించినట్లు జిల్లాప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలలో వందమంది బాల,బాలికలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ సైక్లింగ్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన వారిని డిసెంబర్ రెండోవారంలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు పంపుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టగ్‌ఆఫ్ వార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుప్రసన్నభట్, గౌరవాధ్యక్షుడు తాన్‌సింగ్, సత్యఆంజనేయులు, నిర్వహణ కార్యదర్శులు, పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్‌కుమార్, బి. రూప, అనురాధ, విద్యాసాగర్, రమణమ్మ, అనీఫ్, అలీషేర్, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, వందమంది విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలను జెండాఊపి ప్రారంభిస్తున్న సిఐ సీతయ్య



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలి



ఓటర్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ రాజునాయక్

**వంగూరు, నవంబర్ 27, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు బాధ్యతగా భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రాజునాయక్ అన్నారు. ఆదివారం వంగూరు మండల కేంద్రంలోని 17,18,19, కొండారెడ్డి పల్లి గ్రామంలోని 15,16 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. గ్రామాల్లో యువతీ, యువకులకు అవగాహన కల్పించి ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజా ప్రతినిధులు, నాయకులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్ ల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఓటర్ నమోదును నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. ఆయన వెంట యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భైరాపూర్ పెద్దమ్మ ఆలయానికి సర్పంచ్ విరాళం



ఆలయ నిర్వాహకులకు విరాళాన్ని అందజేస్తున్న సర్పంచ్ దార్లకుమార్

**వెల్దండ, నవంబర్ 27, ప్రభాతవార్త:** వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెద్దమ్మ ఆలయానికి గ్రామ సర్పంచ్ దార్లకుమార్ తన వంతు సహాయంగా రూ.1,11లక్షలను ఆలయ నిర్వాహకులకు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ ఆలయాన్ని తర్వితగతిన, నాణ్యతగా నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మల్లేష్‌యాదవ్,ప్రెసిడెంట్ వెంకటేష్‌యాదవ్, సభ్యులు రాములు, వెంకటేష్, శ్రీశైలం, రామకృష్ణ, ఈదన్న, జగన్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## విశ్రాంతి భవన నిర్మాణానికి భూమి



భక్తుల విశ్రాంతి భవనానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, నవంబర్27, ప్రభాతవార్త:** గుండాల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో భక్తుల విశ్రాంతి భవనానికి ఆదివారం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన గౌడుగు చెన్నయ్యతో కలిసి దేవాలయ చైర్మన్ గునగంటి మధుసూదన్‌రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా దాత గౌడుగు చెన్నయ్యను ఆలయ చైర్మన్ గునగంటి మధుసూదన్‌రావు అభినందించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి,అంజయ్యయాదవ్,బాలస్వామిశర్మ,ఈఠ ప్రసాద్, ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, సంతోష్‌శర్మ, నరహరిశర్మ, సూరిశర్మ తదితరులు ఉన్నారు.

## జానపద కల్చరల్ సొసైటికి కేశపాగ నారాయణ కళాబృందం ఎంపిక

**శ్రీరంగాపురం,నవంబర్ 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ సీజీఓ టవర్ కవాడిగూడ వద్ద భారత ప్రభుత్వం కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు జానపదం, పల్లె సిద్దుల విభాగంలో మండల కళాజాత టీం రమాబాయ్ కల్చరల్ ఆర్ట్స్ కేశపాగ నారాయణ బృందం ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు టీం లీడర్ కేశపాగ నారాయణ, మల్లెపు నరసింహ, కె.చంద్రశేఖర్, అశోక్, వెంకటేష్, నాగరాజు గౌడ్, మద్దిలేటి, సహదేవుడు, శ్రీకాంత్, ఎర్రన్న, చిన్ని కృష్ణ, భాస్కర్, విజయ్ తదితరులు ఎంపిక కావడం జరిగింది.

## యుద్ధాలు మానవ మనుగడకు పెను ముప్పు

● ప్రపంచశాంతి మానవ అభివృద్ధికి దిక్సూచి: ఎఐపీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి రఘుపాల్

**వనపర్తి టౌన్,నవంబర్ 27 ప్రభాతవార్త:** అకిలభారత శాంతి సంఘీభావ సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా 2వమహాసభలు జడ్పీ హాల్ లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో మొదటి ప్రపంచ యుద్ధం అనేక చేదు అనుభవాలను మిగిల్చింది, భయంకరమైన ఆ యుద్ధం సృష్టించిన నష్టాలు, కష్టాలు కన్నీళ్ల నేపథ్యం నుండి ప్రపంచశాంతి సంఘం స్థాపన ఆవిర్భావం జరిగిందని అన్నారు. ప్రశాంతమైన చైతన్యపు జ్యోతిలా వెలుగును పంచుతూ శాంతి మార్గాన్ని చూపుతుందని అన్నారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ మానవాళి ఐక్యతకు మార్గదర్శనంగా ఉంటుదని అన్నారు. అచలభారత శాంతి సంఘీబావ సంఘం రాష్ట్ర కన్వీనర్ కెవిపాల్ మాట్లాడుతూ మనం సాధించగలం అన్న స్థిర సంకల్పంతో ప్రపంచ దేశాల ప్రజలంతా ప్రపంచశాంతి కోసం ముందడుగు వేయాల్సిన సందర్భం ఇదేనని అన్నారు. సామ్రాజ్యవాద వలసవాద యుద్ధం మాదా ఉగ్రవాద మతోన్మాద జాతి అహంకార విధానాలను వ్యతిరేకంగా పోరాడాలని దేశాల మధ్య ప్రజల మధ్య శాంతి సామరస్యం స్నేహం పెంపొందించడం కోసం కృషి చేయాలని పర్యావరణ మానవహక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్యం సెక్యులరిజం సార్వభౌమాదికారం కోసం కృషి చేయాలని అన్వాయుధ ఉత్పత్తి పోటీ సైనిక స్థావరాల నివారణకు కృషి చేయడం నిరాయుధీకరణ కొరకు ఉద్యమించడం అలిన విధానాన్ని విముక్తి ఉద్యమాలను బలపరచాలని ఆయా దేశాల అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు జడ్పీ చైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్ ప్రసంగించారు. కార్యక్రమంలో వివిధ పార్టీ ప్రజాసంఘాల నాయకులు వనగంటి నాగేశ్వర్, ఎండి జబ్బార్, విజయారాములు, కళావతమ్మ, పుట్ట ఆంజనేయులు, రామిరెడ్డి, పసుపుల తిరుపతయ్య, చీర్ల జనార్దన్, చిరంజీవి, మండ్ల ఆంజనేయులు, ఎస్.నారాయణ, రమేష్, గపాలకృష్ణ, ఉమ, సాయిలీల, కళ్యాణ్, ఎత్తంశివ, నరసింహ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక

**వనపర్తి ప్రతినిధి,నవంబరు 27 ప్రభాతవార్త:** స్థానిక వనపర్తిలోని సితార గ్రాండ్‌లో 1988,1989 బ్యాచ్ ముసాపేట్ జడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు చదువుకున్న రోజులను గుర్తుకు చేసుకుని ఒకరిని ఒకరు పలకరించుకుని, ఎవరెవరు ఏమి చేస్తున్నారు, పిల్లలు ఏమి చదువుతున్నారు అనే విషయాలను చర్చించుకుని అందరు కలిసి భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. వీరి బ్యాచ్‌లో చనిపోయిన వారిని గుర్తు చేసుకుని రెండు నిమిషాలు మౌనం పాటించారు. బ్యాచ్‌లో చాలామంది ప్రభుత్వ ఉద్యోగస్తులుగా స్థిరపడ్డారు. అందులో ప్రస్తుత వనపర్తి మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి కూడా ఈ బ్యాచ్‌కు చెందిన వారు కావడం విశేషం. అదేవిధంగా వాళ్లతోపాటు చదువుకున్న విద్యార్థి కొమ్మిరెడ్డిపల్లి వాసికి ఆరోగ్యం బాగా లేనందున అతనికి అందరు కలిసి కొంత మొత్తం జమచేసి వెళ్లి అతనికి సహాయం చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం ఎఆర్ నాగరాజు (పోలీస్ డిపార్టుమెంట్), విక్రమసింహారెడ్డి (వనపర్తి) మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో 60 మంది వరకు పాల్గొన్నారు.



# సెలువులో చిలకటోనిపల్లి బీఎల్ఓ..

- అయోమయంలో యువత..!
- కొత్త ఓటర్ల నమోదు ఎలా మరీ?
- ముగిసిన మొదటి విడత దరఖాస్తుల గడువు

**పెద్దమందడి,నవంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26,27వ తేదీలలో ప్రత్యేక కౌంటర్ ద్వారా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా ప్రతీ గ్రామం, వార్డులోని అంగన్వాడీ టీచర్లను బీఎల్ఓ లుగా నియమిస్తూ రెవెన్యూశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇది ఇలా ఉంటే పెద్దమందడి మండల పరిధిలోని చిలకటోనిపల్లి అంగన్వాడీ టీచర్ గొంది మంజుల గత రెండున్నర నెలల నుండి సెలవులో ఉంది. ప్రభుత్వం చేపట్టిన కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామంలో దాదాపు 20నుండి25 మంది యువతీ యువకులు 18 సంవత్సరాలు నిండిన వారు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త ఓటర్ల నమోదు కేంద్రాన్ని చిలకటోనిపల్లి లో ఏర్పాటు చేయకపోవడంతో తమ దరఖాస్తులు ఎవరికి ఇవ్వాలో కొత్త ఓటర్లలో తెలియని ఆందోళన వ్యక్తం అవుతుంది. అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడంతో అభ్యర్థులు మొదటి విడత గడువు ఆదివారం తో ముగిసింది. ఈ అంగన్వాడీ టీచర్ మంజుల సెలవు పెట్టుకోవడంతో మోజర్ల గ్రామానికి చెందిన 1వ అంగన్వాడీ సెంటర్ శారదకు అంగన్వాడీకి సంబందించిన ఫుడ్, ఇతర వ్యవహారాలను చూసేందుకు బాధ్యతలు ఇచ్చారు. బీఎల్ఓ బాధ్యతలు ఎవరికి ఇచ్చారో తెలియకపోవడంతో గ్రామంలోని కొత్త ఓటర్లు అయోమయంలో పడ్డారు.



కొత్త ఓటర్ల నమోదు పై సందిదగ్ధంలో ఉన్న చిలకటోనిపల్లి యువత

*సోమవారం తానే స్వయంగా గ్రామానికి వెళ్లి దరఖాస్తులు తీసుకుంటా: సంధ్య, తహసీల్దార్*



చిలకటోనిపల్లిలో అంగన్వాడీ టీచర్(బీఎల్ఓ) సెలువులో ఉండటం కొత్త ఓటర్ల నమోదుపై అయోమయంలో యువత ఉండడంపై తహసిల్దార్ సంధ్యను ప్రశ్నించగా ఆమె స్పందించారు. తన దృష్టికి ఆమె సెలవులో ఉన్నట్లు రాలేదని తాను సోమవారం చిలకటోనిపల్లి గ్రామానికి వెళ్లి కొత్త ఓటర్ల నమోదు కై వచ్చే దరఖాస్తులను తీసుకుంటానని ఆమె తెలిపారు.

## సీఎం సహాయనిధి పేదల పాలిట ఓ వరం

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**శ్రీరంగాపురం,నవంబర్ 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన గొల్ల ముల్లెం నాగన్న కు హైదరాబాద్ నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో మోకాలి మార్పిడి కోసం రూ.1లక్ష మంజూరు అయ్యాయి. ఎల్ఓసీ ని ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గొల్ల నాగన్న కుమారుడు గొల్ల కురుమన్న కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. సీఎం సహాయనిధి ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ నిరుపేదల పాలిటవరంగా మారాయాని అన్నారు. సీఎం సహాయనిధితో కార్పొరేట్ వైద్యాన్ని పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆపదలో ఆదుకున్న మంంద్రి నిరంజన్ రెడ్డి కి బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస వనపర్తి జిల్లా మీడియా సెల్ కన్వీనర్, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు దాడి యోగానందరెడ్డి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి రూ.1లక్ష ఎల్ఓసీ అందజేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ◆ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

**మల్దకల్, నవంబరు 27ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండలం పరిధిలోని, మద్దెలబండ, నేతోనిపల్లి, మల్దకల్ గ్రామంలో బిసి, ఎస్సీ, మైనార్టీ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ హాజరయ్యారు. ఎమ్మెల్యేకు సర్పంచ్‌లు, తెరాస నాయకులు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా బిసి, ఎస్సీ, మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజల లబ్దిపొందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల లబ్దిపొందే విధంగా కృషిచేయడం జరుగుతుంది. అదే విధంగా దాన్ని కులాలను గౌరవిస్తూ వారికి పూర్వవైభోగం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కెసిఆర్‌తో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకుని ప్రతి గ్రామంలోని పేదప్రజలు వివాహ శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటి ఫంక్షన్ హాల్‌లోనూ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతిఒక్కరూ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్‌లో బిసి,ఎస్సీ, మైనార్టీలకు కేటాయించడం జరిగింది.మైనార్టీ కోసం మైనార్టీ గురుకుల పాఠశాల అదేవిధంగా షాదీముబారక్ అనేకమైన సంక్షేమ పథకాలు మైనార్టీ నాయకులకు అండగా నిలిచిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. దేశంలో దళితులను గత ప్రభుత్వాలను ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారని కానీ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ దళితులకు అన్నివర్గాలతో సమానంగా ప్రాధాన్యం వారు కూడా ఎదగాలని దళిత బంధువులకు పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి దళితుల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడని, ప్రతి ఇంటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రైతుబంధు, 24 గంటల కరెంటు, రైతుభీమా, ఇంటింటికి మంచినీళ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాల అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపిపి రాజారెడ్డి, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, రాజశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, సుదర్శన్‌రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ ప్రహ్లాదరావు, సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ ప్రహ్లాదరావు, సర్పంచ్‌లు జయమ్మ, యాకోబ్, చిన్నరాములు, వీరేష్‌నాయక్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ సవారన్న, తెరాస పార్టీ నాయకులు సీతారాంరెడ్డి,సత్యరెడ్డి,శేషంపల్లి నర్సింహులు,అజయ్, తూం కృష్ణారెడ్డి, నరెందర్,మధునాయకి, నారాయణ, భాస్కర్, తిమ్మరాజు, భాస్కర్ గౌడ్, ప్రభాకర్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేష్, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

## బీఎల్ఓలు ఇంటింటి సర్వే ద్వారా కొత్త ఓటర్లను నమోదు చేయాలి

● వచ్చే నెల 3,4, తేదీలల్లో కూడా బీఎల్ఓలు అందుబాటులో ఉండాలి: తహసీల్దార్ సంధ్య

**పెద్దమందడి,నవంబర్ 27 ప్రభాతవార్త:** బీఎల్ఓ లు అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్లను నమోదు చేయడంతో పాటు ఓటర్ జాబితాలో మార్పులు చేర్పుల పై దృష్టి సారించాలని పెద్దమందడి తహసిల్దార్ సంధ్య బీఎల్ఓ లకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26,27వ తేదీలలో, డిసెంబర్ 3,4 తేదీలలో నిర్వహించే శిబిరాల ద్వారా 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తహసిల్దార్ సంధ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో ఓటు నమోదు కార్యక్రమాన్ని, పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం తహసిల్దార్ సంధ్య పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సంధ్య మాట్లాడుతూ అధికారులను ఓటర్‌ల జాబితా లో మీపేరు లేకుంటే ఫారం-6 ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ నమోదుకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకకరు ఓటు నమోదు కార్యక్రమాన్ని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతయ్య, అంగన్వాడీ టీచర్స్ సునిత, లక్ష్మీ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



పామిరెడ్డిపల్లిలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సంధ్య

## ఉద్యానవన పంటల సాగులో నూతన పద్ధతులను అవలంబించాలి

● ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రశేఖర్

**కొత్తకోట,నవంబర్ 27 ప్రభాతవార్త:** ఉద్యాన రంగంలో ఆదునాతన పద్ధతులు పాలింటి రైతులు అధిక దిగుబడి పొందాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాలెం గ్రామంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల మోజర్ల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గత వారం రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరం నేటితో ముగిసింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా రైతులకు, యువకులకు అవగాహన కల్పించారు. అందులో నర్సరీ యాజమాన్యం, స్వల్పకాలిక ఉద్యాన పంటలు వాటి లాభాలు వేసవిలో కూరగాయల సాగు పోషకాహారలోప నివారణ, స్వచ్ఛభారత్ లో మొక్కలు నాటడం, భూసార పరీక్షలు నిర్వహించడం జరిగింది.



## ఉప్పునుంతల,చింతపల్లి మీదుగా హైదరాబాద్‌కు బస్సుసౌకర్యం

**ఉప్పునుంతల, నవంబరు 27ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలను కలుపుకుంటూ గ్రామీణ ప్రయాణీకులు, ప్రజల సౌకర్యార్థం అచ్చంపేట ఆర్టీసి డిపో అధికారులు వయా ఉప్పునుంతల, కంసాన్‌పల్లి, చింతపల్లి మీదుగా హైదరాబాద్‌కు నూతనంగా ఆర్టీసి బస్సును ఏర్పాటు చేసినట్లు ఈ మేరకు ఆదివారం అచ్చంపేట ఆర్టీసి డిపో మేనేజర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజల నుండి వచ్చిన వినతులను దృష్టిలో పెట్టుకుని నేరుగా హైద్రాబాద్‌కు బస్సును ఏర్పాటు చేశామని తెలిపారు. అచ్చంపేట బస్టాండ్‌లో ఉదయం 8.30 గం.లకు బయలుదేరుతుందని, హైద్రాబాద్ ఎంజిబిఎస్ బస్టాండ్‌లో మధ్యాహ్నం 12.30 గం.లకు బయలుదేరుతుందని తెలిపారు. అందరికి అందుబాటులో ఉండేవిధంగా బస్సు సమయాలను నిర్ణయించామని తెలిపారు. అచ్చంపేట డిపో పరిధిలో అన్ని రూట్లలో ప్రయాణీకుల సౌకర్యార్థం బస్సులు నడపడం జరుగుతుందని, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణీకులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసి బస్సులోనే సురక్షితమైన ప్రయాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది బాబునాయక్, చంద్రయ్య, జెఆర్ రెడ్డి, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక గ్రంథాల హిందూ ధర్మ ప్రచారం




**కొత్తకోట,నవంబర్ 27 ప్రభాతవార్త:** పట్టణంలోని త్రైత సిద్దాంత ఆధికర్త ప్రభో దనందా యోగీశ్వరుల ఆధ్యాత్మిక గ్రంథాల హిందూ ధర్మ ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తకోట కమిటీ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలో భారతదేశం నందు ఆత్మజ్ఞానులు సంపూర్ణంగా ఉండేవా రని, ఆత్మజ్ఞానం కలిగిన వారు హిందువులని, ప్రపంచ జ్ఞానం కలిగిన వారు ఇంగిత జ్ఞానం కలిగిన వారని ఆయన అన్నారు. అందుకే ఇతర దేశాల్లో భారతదేశాన్ని హిందుత్వమని బోధించు హిందూ దేశంగా పిలిచారని అన్నారు. మతా నికి సంబందించిది కాదని, జ్ఞానానికి సంబందించిందని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, వేణుగోపాల్,వెంకటేష్,జయకృష్ణ, జహంగీర్, రాములు, శంకరమ్మ, లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన యువత ఓటుహక్కు నమోదు చేయించుకోవాలి

**కొత్తకోట, నవంబరు 27ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతీ,యువకులు తప్పనిసరిగా ఓటునమోదు చేయించు కోవాలని తహసిల్దార్ బాల్‌రెడ్డి తెలిపారు. శని, ఆదివారాలలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. అందుకుగాను మొదటి రోజు 27 మంది, ఆదివారం 110 మంది ఓటరు నమోదు చేసుకు న్నారు. మొత్తం 137 మంది ఓటరు నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, దానిని సరైన వ్యక్తులకు వేయాలన్నారు. మద్యం,డబ్బులకు అమ్ముడుపోవద్దన్నారు. కొత్తకోటపట్టణంలోని ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.

## గౌడసంఘం ప్రధాన కార్యదర్శికి సన్మానం

**కొత్తకోట, నవంబరు 27ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ గౌడ సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తిరుపతయ్యగౌడ్‌ను ఇంటగ్రేటెడ్ జాతీయ అధ్యక్షులు శంకర్‌గౌడ్ ఆదివారం కొత్తకోటలో సన్మానించారు. గౌడ కులస్తుల అభివృద్ధి కొరకు కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్మిక విభాగం దేవరకద్ర నియోజకవర్గ అధ్యక్షులు నర్సింహగౌడ్ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**కొత్తకోట, నవంబరు 27ప్రభాతవార్త:** 17 ఏళ్ల వయస్సులో విడిపోయిన వారు ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకుని ఆనందోత్సవంలో మునిగిపోయారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుని సంబరపడ్డారు. 1988లో కొత్తకోటలోని ప్రాథమికోన్నత, ఉన్నత (బాలుర) పాఠశాలలో ఐదవ తరగతిలో కలుసుకున్న వారందరు 1995లో 10వ తరగతి వరకు కలిసి చదువుకుని విడిపోయారు. వివిధ రంగాల్లో స్థిరపడినవారు 27 ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకునేందుకు గత ఏడాది క్రితం వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశారు. గ్రూపులో చిన్నప్పుడు చదువుకున్న 30 మంది మిత్రులను చేర్చారు. గత ఆరు నెలలుగా కసరత్తు చేసి చిన్ననాటి అనుభవాలను పాలుపంచుకోవడానికి కొత్తకోట సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. అంతేకాకుండా తమకు చిన్నప్పుడు పాఠాలు చెప్పిన సీతారామరావు, మోహన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, శాంతిరెడ్డి, ఫ్లారెన్స్, కలమ్మ, లక్ష్మి, ఆంజనేయులు,బుచ్చయ్య,కృష్ణయ్య టీచర్లనుసైతం పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించి వారిని పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఇటీవల జడ్చర్ల సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి గాంధి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్ననాటి మిత్రుడు నర్సింహరాజుకు కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అందరిని ఒకచోట కలిసేందుకు కృషి చేసిన పూర్వ విద్యార్థులు కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్, బాల్‌రాజు, శ్రీనివాస్‌రెడ్డి, కె.శ్రీనివాసులు, డి.రమేష్, శ్రీనివాసులు, విష్ణులను తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న సీఎం సహాయ నిధి

**వెల్దండ, నవంబర్ 27, ప్రభాతవార్త:** అనారోగ్య రీత్య మెరుగైన వైద్యం పొందలేని వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని టీఆర్ఎస్ పార్టీ నాయకులు కేశమల్ల కృష్ణ అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీదేవికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ.16 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబసభ్యులకు కేశమల్ల కృష్ణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంరిలీఫ్ ఫండ్ అపన్నహస్తంలా నిలిచిందన్నారు. వైద్యం పొంది ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా పేద వారికి సీఎం సహయనిధి ఎంతో పారదర్శకంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తోందన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, రాములు, ప్రవీణ్‌నాయక్, సుధాకర్‌రెడ్డి, మల్లయ్య, భీష్మారెడ్డి, గోవర్ధన్, శ్రీశైలం, కిరణ్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



బాధితునికి చెక్కు అందజేస్తున్న కేశమల్ల కృష్ణ